



అమీన్‌పూర్ : రోడ్డు షోలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

# బీఆర్ఎస్ జోరు.. ప్రతిపక్షాల బేజారు

- ఊరూరా జోరందుకున్న 'కారు' ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు
- మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించండి : ఎమ్మెల్యే గూడెం
- గూడెం మహిపాల్ రెడ్డి రోడ్డు షో, ర్యాలీ

**పటాన్‌చెరు బృందం, నవంబర్ 18 :** బీఆర్ఎస్ నాయకుల జోరు ప్రచారంతో ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీల నాయకులు బేజారవుతున్నారు. గులాబీశ్రేణులు ఇంటింటికకీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని ఓటర్లను కోరుతున్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల హామీలను ఓటర్లకు వివరిస్తున్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పీజేఆర్, హెచ్ఎంటీ, ఆర్టీసీ కాలనీల్లో గూడెం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో అమీన్‌పూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా చేయడంతో పాటు నాలుగేళ్లలో రూ. 150కోట్లతో మౌలిక వసతులను కల్పించి రూ. 120కోట్లతో 5రిజర్వాయర్లను నిర్మించామని తెలిపారు. శనివారం జిన్నారం మండలంలోని లక్ష్మీపతి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రె స్ నాయకులు, యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కుండువా వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.



జిన్నారం : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న లక్ష్మీపతిగూడెం కాంగ్రెస్ నాయకులు



జిన్నారం: ఊట్ల బీఎస్పీ నాయకుడికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్



బొల్లారం : జ్యోతి నగర్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి



గుమ్మడిదల : ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామచంద్రాపురం : భారతీనగర్‌లోని ఎంఐజీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



రామచంద్రాపురం : ఆర్సీపురం సాయినగర్‌కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్



రామచంద్రాపురం : శ్రీనివాస్‌నగర్‌కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గుమ్మడిదల : బొంతపల్లి పారిశ్రామికవాడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## క్రీడలకు పెద్దపీట వేశాం

పటాన్‌చెరు, నవంబర్ 18 : క్రీడలకు పెద్దపీట వేశామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ క్రీడలకు, క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రాష్ట్రం క్రీడలకు కేంద్రంగా మారుస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఐదు క్రీడాస్టేడియాలను నిర్మిస్తున్నామన్నారు. మైత్రి మైదానాన్ని అభివృద్ధి చేశామన్నారు. రూ. 7.5కోట్లు ఖర్చు చేసి మైత్రి మైదానం క్రీడాకారుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పలువురు క్రీడాకారులు ఎమ్మెల్యేకు తమ సంఘాల తరపున మద్దతుగా నిలుస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మైత్రి మైదానం అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, ఎక్బాల్, ఉమర్, ఎల్లయ్య, పృథ్విరాజ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛట్ పూజల చెరుకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం

## ఛట్ పూజల కోసం చెరుకు గడల పంపిణీ

పటాన్‌చెరు, నవంబర్ 18 : ఛట్ పూజలకు అవసరం అయిన చెరుకు పంపిణీ కార్యక్రమాన్ని పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఏర్పాటు చేయగా వాటికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఛట్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీహార్, యూపీ వాసులు ఎంతో పవిత్రంగా ఛట్ పండుగను జరుపుకొంటారన్నారు. ప్రతి ఏడాది వారి పండుగను స్నేహభావంతో స్థానికంగా గొప్పగా జరిగేలా చూస్తున్నామన్నారు. భారతదేశంలోని భిన్నమైన సంప్రదాయాలకు కేంద్రం పటాన్‌చెరు అన్నారు. ఈ పండుగకు వస్తున్న ప్రతి ఒక్కరికీ ఆహ్వానం పలికారు. కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ యూపీ, బీహార్ రాష్ట్ర ప్రజలు జరుపుకునే ఛట్ పండుగకు తాను ఘనమైన ఏర్పాట్లు చేశానన్నారు. అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇవ్వడం తెలంగాణలో కనిపిస్తుందన్నారు. పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకొనేలా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సందీప్‌షా తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డిలో..**

బొల్లారం, నవంబర్ 18 : బొల్లారం పారిశ్రామిక వాడలోని బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రజలు జరుపుకునే పూజల కోసం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి శనివారం పోచమ్మ బస్తీలోని చెరుకు గడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మూడు రాష్ట్రాల ప్రజల సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఛట్ దేవతా, సూర్య భగవానుడి పూజల కోసం చెరుకు గడలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంపత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దీననాథ్, లఖన్, చక్రపాణి, నరేందర్, నాగిరెడ్డి, శ్రీరామ్ తివారీ, ధనరాజ్, దిగంబర్, ప్రవీణ్‌రెడ్డి, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్ర రాష్ట్రాల మహిళలు పాల్గొన్నారు.



బొల్లారం : ఛట్ పూజలకు చెరుకు గడలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

జిన్నారం, నవంబర్ 18 : ఖాజీపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 181 ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ శనివారం జేసీబీతో కూల్చి వేశారు. ఖాజీపల్లి గ్రామ పరిధిలోని 181 ప్రభుత్వ స్థలంలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలను ఇచ్చింది. ఇక్కడ ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. కాగా శంబీపూర్‌కు అనుకొని ఉండటంతో గుట్టల మధ్య, ఖాళీ స్థలల్లో కొందరు అక్రమార్కులు రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ అధికారులు రెండుసార్లు కూల్చివేతలు జరిపారు. అయిన నిర్మాణాలు ఆగడం లేదు. కాలనీకి అనుకొని ఉన్న గుట్టల మధ్య, ఖాళీ స్థలాల్లో నిర్మించిన రెండు ఇండ్లను, రెండు బేస్మెంట్లను ఆర్ఐ జయప్రకాశ్‌నారాయణ జేసీబీతో కూల్చి వేయించారు. ఇండ్లను నిర్మించిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ తెలిపారు.





ఖాజీపల్లిలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని జేసీబీతో కూల్చేస్తున్న ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ